వాహనాలపై స్టిక్కర్లకు ఎన్నికల కోడ్ వర్తించదా..!

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ప్రకటన కూడా పూర్తయిన చాలా చోట్ల ఎన్నికల కోడ్ నిబంధన కనిపించడం లేదు. నిబంధనల ప్రకారం గోడపత్రికలు, ఫ్లెక్సీలు రాజకీయ నాయకుల విగ్రహాలపై ముసుగులు వేశారే కానీ వాహనాలపై ఉన్న స్టిక్కర్లను తొలగించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు ప్రతివిమర్శలతో ప్రచారపర్వం మొదలైంది. శాసనసభ రద్దయిన రోజు నుంచే ఎమ్మెల్యేలు మాజీలుగా మారారు. కేవలం సీఎం, మంత్రులు మాత్రమే తమ శాఖలోని పనులను ఆపద్ధర్మంగా నిర్వర్తిస్తున్నారు కానీ వాహనాలపైన జగనన్న సిద్ధం స్టిక్కర్లను చాలాచోట్ల తొలగించకపోవడంతో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇలాంటి వాహనాలు మారుమూల ప్రాంతాలు, నియోజకవర్గ కేంద్రంలో కనిపిస్తుండటం గమనార్హం.

ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. గురువారం గొలుగొండ మండలం కృష్ణదేవి పేట పోలీస్ చెక్‌పోస్టును ఎస్పీ కెవి.మురళీకృష్ణతో కలిసి ఆయన సందర్శించారు. అలాగే కృష్ణదేవి పేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి విద్యుత్తు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అన్ని ఉన్నాయా లేదా అని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామాల్లో గల చెక్ పోస్టలను, పోలింగ్ కేంద్రాలను తనిఖీలు చేసి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, ఎంపీడీఓ రత్నకుమారి, ఎంఈఓ సత్యనారాయణ, నర్సీపట్నం, కృష్ణ దేవి పేట ఎస్సైలు సుధాకర్‌రావు, ఉపేంద్ర పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: గ్రామీణ నీటి సమస్యను పరిష్కరించుటకు గురువారం క్రాష్ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల 31 పంచాయతీలలో 20 రోజులు ఎక్కడైనా వాటర్ ట్యాంకులు కానీ బోర్లు కానీ రిపేర్లు వస్తే సంబంధిత పంచాయతీకి సకాలంలో బోర్ మెకానికులు వెళ్లి రిపేర్లు చేస్తారని తెలిపారు. ఎక్కడ నీటి సమస్య వచ్చినా తక్షణమే త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

మద్యం, మాదక ద్రవ్యాలపై కట్టుదిట్టమైన చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో మద్యం, మాదక ద్రవ్యాల సరఫరాపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం తాడేపల్లి నుండి ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనకాపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలో తాటిపర్తి, ఎ.ఎల్.పురం, కోనాం, గొలుగొండల వద్ద నాలుగు చెక్ పోస్టలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు ఎక్సైజ్ శాఖల అధికారులు నిరంతం నిఘా వుంటుందన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మదకద్రవ్యాల ఉత్పత్తి, నివారణకు పోలీసు ఎక్సైజ్ శాఖల అధికార్లు ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు మార్గాలనే కాకుండా నడక మార్గాలలో కూడా నిఘా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అక్రమ మద్యం, గంజాయి సాగు, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయ దారులపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, పోలీస్ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోను అక్రమ మద్యాన్ని, గంజాయి తదితర మాదక ద్రవ్యాల సరఫరా, వాడకంపై ఉక్కు పాదం మోపాలని ఆయా విభాగాల అధికారులకు స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగుచేసే గిరిజనులకు ఆపరేషన్ పరివర్తన కింద గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటల సాగుకు ప్రోత్సంహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అనకాపల్లి నుండి అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, ఎక్సైజ్ శాఖ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసన అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలో దాలివలస ప్రాథమికోన్నత పాఠశాల, గొండుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అంత్య పరీక్ష నిర్వహణను డైట్ లెక్చరర్ మహాలక్ష్మి పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్కులు కరెక్షన్, నాడు నేడు పనుల నిర్వహణ, రక్తహీనత గల విద్యార్థుల వివరములు పరిశీలించారు. గుండుపాలెం పాఠశాలలో టీచింగ్ ప్రాక్టీస్ ఇంటర్న్‌షిప్ కొరకు వచ్చిన భీమునిపట్నం డైట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. బాగా చదివిన విద్యార్థులకు ఆమె కథల పుస్తకములు బహుమతిగా విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవార్ల ద్వితీయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలం చౌడువాడలో మరిడిమాంబ బంగారమ్మ అమ్మవార్ల ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయం వద్ద భక్తులు పసుపు కుంకుమ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవార్లకు 1/2 కేజీ వెండి హారం మునగపాక ఎంపీపీ మళ్ల జయమ్మ బహూకరించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దాడి ఎరుకనాయుడు, శిల్పరశెట్టి వెంకటరావు సారధ్యంలో ఎడ్ల పరుగు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మాడుగుల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పైలా ప్రసాదరావు పాల్గొని అమ్మవారికి పూజలు జరిపి ఎడ్ల పరుగు ప్రదర్శనలో పాల్గొన్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శిల్పరిశెట్టి ముసలి నాయుడు, మళ్ల సూరిబాబు, మళ్ల వెంకటరమణ, రాపేటి రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకాపు సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా జెర్రిపోతుల

విశాలాంధ్ర - ఎలమంచిలి రూరల్: తూర్పుకాపు సంక్షేమ సంఘం యువ జన అధ్యక్షుడిగా జెర్రిపోతుల వెంకటరావును నియమించినట్లు తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీహరి గురువారం తెలిపారు. పిఎస్ఆర్ పేట గ్రామంలో జరిగిన తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ తూర్పు కాపు సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా పద్మనాభరాజుపేట గ్రామానికి చెందిన జెర్రిపోతుల వెంకటరావు (జేవీఆర్)ను, ప్రధాన కార్యదర్శిగా బయ్యవరం గ్రామానికి చెందిన చంద్రగిరి నూకరాజు (నాని)లను నియమించినట్టు తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియామకమైన జేవీఆర్, నానీలకు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బంగారుమెట్ట నానాజీ, జిల్లా కోర్ కమిటీ సభ్యుడు నక్కా శివ శంకర్ సమక్షంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదుతూరు శ్రీను, రావి రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

84వ వార్డులో మలసాల భరత్ కుమార్ ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జీవీఎంసీ 84వ వార్డు ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో గురువారం కోట్ని వీధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అడుగడుగునా భరత్ కుమార్ కు మహిళలు పూల వర్షంతో, అడుగడుగునా హారతులు ఇచ్చి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కోట్ని వీధి ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఉండే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారని ఆయన తెలియజేశారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చారని. మహిళలకు మరెన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్‌కు దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, అప్పికొండ రవిశంకర్, కోరుకొండ అప్పల సూరి, కోరుకొండ మునిస్వామి, గాడి మాదురి నాయుడు సేనపతి సాయి జెట్టి వాసు, మమ్మిడి లక్ష్మీపతి,బీ. ఈశ్వరరావు, కొణతాల సత్తిబాబు, కొట్ని శ్రీనివాస్, పిల్లల శివ అప్పారావు, బాబు హరినాథ్, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

146 ఒడిస్సా మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర - పరవాడ: ఒడిస్సా నుంచి బోలేరా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను పరవాడ పోలీసులు స్వాధీనం చేసున్నారు. దీనికి సంబంధించి సిఐ ఎస్.బాల సూర్యరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తికి చెందిన లాది సుశాంత్ పాత్రో, కొత్తవలస గ్రామానికి చెందిన లేంక గౌరీ శంకర్ అనే ఇద్దరూ ఒడిస్సా రాష్ట్రం బరంపురంలో మద్యం కొనుగోలు చేసి బొలెరో వాహనంలో తానం గ్రామానికి తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు బుధవారం అర్ధరాత్రి సీఐ తన సిబ్బందితో తానం సమీపంలో పట్టుకున్నారు. బొలెరాను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుంచి రూ.19,194 విలువ చేసే 146 ఒడిస్సా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. పట్టుపడ్డ మద్యం సీసాలు సీజ్ చేసి మద్యాన్ని తరలించడానికి ఉపయోగించిన బొలెరో వాహనాన్ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జనసేనలో కొనసాగుతున్న వలసలు

విశాలంధ్ర - అచ్చుతాపురం: మండలంలో దుప్పితూరు గ్రామానికి పలువురు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. అలాగే మండలంలో పలువురు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు, మాజీ జడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి, లాలం చందు, మోటూరు శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు .

ఎన్నికల నిర్వహణపై సమావేశం

విశాలాంధ్ర - ఎలమంచిలి: ఎన్నికల నిర్వహణ చేపట్టవలసిన చర్యలపై ఎలమంచిలి ఆర్ఓ మనోరమ గురువారం పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ, ప్రచార సామాగ్రి తీసుకోవలసిన పర్మిషన్ మొదలైన అంశాలపై వివరించారు. ఎంసిసి, ఎఫ్ఎస్‌టి అమలుపై విధివిధానాలు, తీసుకున్న చర్యలు గూర్చి ప్రచారంనకు సంబంధించి అనుమతులు ఏ విధంగా పొందాలి అనే అంశాలపై ఆమె నాయకులకు, అధికారులకు వివరించారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర - పరవాడ: ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలునాయుడిని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ తదితరులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో మాడుగుల నియోజకవర్గం తారువ గ్రామంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి బూడికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ జెడ్పీటీసీ పైలా సన్యాసిరాజు, పార్టీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, పరవాడ జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పెందుర్తి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, నాయకులు గండి రవికుమార్, వెన్నెల సింహాద్రి, పైలా రేగారావు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - నక్కపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గురువారం సిఐ ఎ.విజయ్కుమార్ ఆధ్వర్యంలో చినదొడ్డిగల్లు, సీతంపాలెం, ఉపమాక, సారిపల్లివానిపాలెం, నక్కపల్లి, రాజయ్యపేట, అమలాపురం, ఉద్దండపురం, దేవవరం, గొడిచెర్ల తదితర గ్రామాల్లో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సి.ఐ ఎ.విజయకుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. ఓటర్ల నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



మల్లవరంలో గణేష్ ప్రచారం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం మల్లవరం గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉమాశంకర్ గణేష్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాను గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు వాసు, భద్రాచలం, వైసీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవింద, కో బ్యాంక్ అధ్యక్షులు నాగేశ్వరరావు, వైసీపీ యూత్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీను, రావన్నపాలెం సర్పంచ్ అయ్యప్ప, పెట్ల దొరబాబు, చిటికల రమణ, బాల, నాయకులు మిడతాన తాతాజీ పాల్గొన్నారు.

పూరి, కోణార్క్‌లలో వైసీపీ, టీడీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం

- వలస మత్స్యకారులు ఓట్లు వేసి గెలిపించాలని సమావేశాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: నియోజకవర్గంలోని 18 మత్స్యకార గ్రామాలకు చెందిన సుమారు 8వేల మంది మత్స్యకారులు ఒడిస్సా రాష్ట్రంలోని పూరి, కోణార్క్ లకు వలసలు వెళ్లి అక్కడ నివాసం ఉండడంతో వారి ఓట్ల కోసం వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఆయా పార్టీల ముఖ్య నాయకులు, మత్స్యకార నాయకులతో అక్కడకు చేరుకొని వారితో సమావేశాలు, చర్చలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో గ్రామాలకు వచ్చి వారికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మత్స్యకారుల కోసం వారి వారి ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు, తిరిగి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా అక్కడ మత్స్యకార నాయకులు వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు, టిడిపి అభ్యర్థి వంగలపూడి అనితలకు ఘనంగా సన్మానించారు. కంబాల జోగులు వెంట జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ధనిశెట్టి బాబూరావు, బొలిశెట్టి గోవిందరావు, చోడిపిల్లి శ్రీనివాసరావు, కోడా కోటేశ్వరరావు, యజ్జల సత్యనారా యణ, గోసల రమణ, చేపల దేముడు, విరమాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వంగలపూడి అనిత వెంట బొంది కాశీ విశ్వనాద్, వంకా హరి, గోసల తాతారావు, పిక్కి శ్రీను, గోసల శ్రీకాంత్, చోడిపిల్లి బంగారి, కొవిరి గంగాధర్, కారే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం రావాలంటే కూటమి గెలుపే లక్ష్యం కావాలి

విశాలాంధ్ర - కశింకోట: జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిల గడప గడప ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని బయ్యవరం గ్రామంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, మండల కోర్ కమిటీ సభ్యులు ఎస్కే బాబర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రచారంలో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల జిల్లా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ఎంపి సి.ఏం రమేష్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు మెరుగైన జీవన విధానం కల్పించాలంటే ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆ దిశగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అబ్యర్థులను గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభు త్వంలో ప్రజలు అన్ని విధాలా మోసపోయారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బటన్ నొక్కి తిరిగి జైలుకు పంపించవలసిన సమయం ఆసన్న మైందన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం గ్రామ పార్టీ టిడిపి అధ్యక్షులు సిహెచ్ ప్రసాద్, జనసేన అధ్యక్షులు చంటి, సీరం వెంకటలక్ష్మి, సిహెచ్ అప్పలనాయుడు, సిహెచ్ శ్రీను, గంగ రాజు, నాగరాజు, మాణిక్యం, సూరి అప్పారావు, జి.లక్ష్మణ రావు, జి.సతీష్, కలేపు ఈశ్వరరావు, గడసాల శ్రీను, గుడిపు ప్రసాద్, గోవింద కలం శ్రీను, సి.హెచ్ రాజు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి గవిరెడ్డి విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీలో శ్రీ సీతారాముల వారి నూతన గుడి నిర్మాణం కొరకు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు గురువారం 15వేల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంద్రు కఅప్ప గంగమ్మ, క్లస్టర్ ఇంచార్జి గొల్లవిల్లి శ్రీరామమూర్తి, బూత్ ఇంచార్జి శంకర్రావు, శంకరం బాలరాజు,ఢిల్లీ నానాజీ, వేగి రాంబాబు, మింది వరాహమూర్తి, చందక ప్రసాద్, హరి హర భూపతి, జి.దేముడుబాబు, చలుగు లక్ష్మి, కాసులమ్మ, పి.మణి, జి.వరలక్ష్మి, అంజలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని ముత్యమాంబ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల నియో జకవర్గం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, పోతల రమణమ్మ, గండి ముసలినాయుడు, రంగలి రామానాయుడు, కసిరెడ్డి శ్రీరాంమూర్తి, బొడ్డు వరాహమూర్తి, గొర్లి గణేష్, కామిరెడ్డి ఏరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాక్ కౌంటింగ్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణతో కలసి బుధవారం సాయంత్రం అనకాపల్లి ఎస్.పి. కార్యాలయం వద్ద గల కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కడ జరుగుతున్న మాక్ కౌంటింగ్ డ్రిల్ ను పరిశీలించారు. కౌంటింగ్ ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులతో మాట్లాడారు. చిన్న తప్పునకు కూడా అవకాశం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, ఆర్డీవో చిన్నికృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో బీసీలకు రక్షణ లేదు

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: తెలుగుదేశం జనసేన బిజెపి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో వాకర్స్ను కలిశారు. క్లబ్ ఆహ్వానం మేరకు ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో వాకర్స్ ని కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . తన విజయానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. అనంతరం సైకిల్ తొక్కుతూ వాకర్స్ అందరినీ ఆనందపరిచి ఉత్సాహంగా కార్యకర్తలతో కలిసి మార్కెట్ యార్డ్ అంతా తిరిగారు. ముందుగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ. మార్కెట్ యార్డులో మట్టితో కూడిన వాకర్స్ ట్రాక్ ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు, డాక్టర్ డి.డి నాయుడు మాట్లాడుతూ. వాకింగ్ వల్ల బిపి నియంత్రణలో ఉంటుందని అన్నారు. మార్కెట్ యార్డ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కాండ్రేగుల జగ్గారావు మాట్లాడుతూ. రామకృష్ణ జనసేన తరపున పోటీ చేస్తున్న సందర్భంగా మా క్లబ్ తరపున రామకృష్ణ విజయానికి కృషి చేస్తామనిఅన్నారు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెల్లవారే యోగ చేస్తున్నానని దీనివల్ల మానసిక ఒత్తిడితో పాటు మనసు ఉత్సాహంగా ఉంటుందనిఅన్నారు ప్రస్తుత సమాజం వివిధ కారణాల వల్ల ఒత్తిడితో ఉన్నారని దానిని అధిగమించడానికి యోగ పరిపూర్ణమైన ఔషధమని ఎటువంటి మందులు వాడకుండా మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవాలి అని రామకృష్ణ అన్నారు. పాత 12, 13, 14 మున్సిపల్ వార్డులలో మూడు పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశంలో కొణతాల మాట్లాడుతూ అసెంబ్లీకి గ్లాసు గుర్తు కు పార్లమెంటుకు కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. పేదల పింఛన్లు పునరుద్ధరించడమే కాకుండా బీసీ డిక్లరేషన్ సభలో చంద్రబాబు ప్రకటించినట్లుగా 50 ఏళ్లకే నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు .భావితరాల భవిష్యత్తు కోసం యువత కూటమి పార్టీలకు అండగా నిలవాలన్నారు. అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పీల గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం రావటం చారిత్రాత్మక అవసరం అన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని కోరారు. బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబుఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్. పట్టణ అధ్యక్షుడు డాక్టర్ నారాయణరావు ప్రసంగించారు. యువకులు ఎదుర్కొంటున్న సమస్యలనుకొణతాల దృష్టికి తీసుకువచ్చారు వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ-జనసేన-బీజేపీ సంయుక్త ప్రభుత్వం రాగానే రజకుల లాండ్రీ షాపులకు ,ధోభి ఘాట్లకు 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తామని ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నీ,పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ నీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల అభివృద్ధి విజయం రాష్ట్రాభివృద్ధికి చారిత్రాత్మక అవసరమనిమాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యల్లపు శివ యల్లపు సత్యనారాయణ కాండ్రేగుల గంగరాజు బీసెట్టి రామకృష్ణ రాపేటి నారాయణరావు కాండ్రేగుల సూరి సత్యనారాయణ మహదాసు వెంకట లావరాజు ,కుప్పిలి జగన్ .బోడి వెంకట్రావు కోట్నీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ బహిరంగ సభకు తరలిరండి

బుద్ద నాగ జగదీశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ఈ నెల 29 ఉదయం అనకాపల్లికి విచ్చేయుచున్నారని, జే ఎం జి స్కూల్ ఎదురుగా ఉన్న స్థలములో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ కు అనకాపల్లి పార్లమెంటు అన్ని నియోజకవర్గాల నుండి తెలుగుదేశం జనసేన అభ్యర్థులు నియోజకవర్గ ఇన్చార్జీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ,జనసేన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావుపార్టీల శ్రేణులకు పిలుపు నిచ్చారు. మొట్టమొదటిసారిగా అనకాపల్లికి విచ్చేస్తున్నారని విశాఖ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం 9:30 గంటలకు లంకెల పాలెం చేరుకుంటారని అక్కడనుండి కారులో కాన్వాయిగా బయలుదేరి 9 :45 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానానికి చేరుకుంటారని అమ్మవారి దర్శనం అనంతరం 10:30 గంటలకు వేల్పుల వీధి శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారు దర్శించుకున్న తరువాత 11 గంటలకు నాగులపల్లి రోడ్డులో ఉన్న జే ఎన్ జి స్కూలు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగ స్థలమునకు చేరుకుంటారని నాగ జగదీష్, రమేష్ బాబు, పరమేశ్వరరావు తెలియజేశారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

కలెక్టరేట్లో ఎన్నికల గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయంలో రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యయ నిర్ధారణ నోడల్ అధికారి, గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కమిటీ ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి టీమ్ ల వారిచే సీజ్ చేయబడిన ఏ పార్టీకి చెందని ప్రజలు తమ అవసర నిమిత్తం తీసుకు వెళ్తున్న నగదు, వస్తువులు, తగిన ఆధారాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాబడని కేసులు మాత్రమే ఈ కమిటీ విచారణ చేస్తుందని చెప్పారు. కనుక ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వాటినే తీసుకువెళ్లాలని తెలిపారు. పట్టుబడిన సొమ్ము, వస్తువుల పై తగిన ఆధారాలు చూపించి టీమ్ ల వారిచే స్టేట్ మెంట్ చేయించు కోవాలన్నారు. పిదప జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలని తెలియజేశారు. పై విషయాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా వ్యయ నిర్ధారణ నోడల్ అధికారి, గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (ఫోన్ నం.92901 29847) తెలిపారు.

టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పూర్వవైభవం : అయ్యన్న

విశాలాంధ్ర-మాకవరపాలెం: టిడిపి అధికారం లోకి వస్తేనే రాష్ట్రానికి పూర్వవైభం వస్తుందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామంలో ఆయన శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందన్నారు. టిడిపి హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తే వైసిపి హయాంలో సమస్యలు పెరిగిపోయాయి అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏమిటో ఎమ్మెల్యే గణేష్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో చూసి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు మాజీ జడ్పిటిసి శేషుకుమార్ మండల టిడిపి ఉపాధ్యక్షుడు చిరంజీవి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద లచ్చన్నపాలెం సర్పంచ్ పోతల రాంబాబు మండల టిడిపి నాయకులు సిద్ద బత్తుల రమణ(శ్రీను)జీ కోడూరు టిడిపి నాయకుడు జయబాబు, జనసేన పార్టీ రూరల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నమ్మి రమణ రాజు, బిజెపి మండల అధ్యక్షులు మర్రి నాయుడు రాచపల్లి టిడిపి నాయకులు జమీందారు జోగిపాత్రుడు, నారాయణరాజుపేట మాజీ సర్పంచ్ గిరి మునిడిపాలెం టిడిపి నాయకులు శ్రీను మాజీ మండల టిడిపి మహిళ రమణమ్మ, పైడిపాల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ వేణు పైడిపాల బూత్ కన్వీనర్లు లగుడు వెంకటరమణ, కింతాడ రమణ, బిజెపి నాయకులు అడిగర్ల రాంబాబు,అనకాపల్లి ఆంజనేయులు బాలరాజు, సిద్ధ బత్తుల వరం, లాలం కృష్ణ, అడిగర్ల రాజు, అద్దూరు రాజు, రాజాన నాని బాబు, లాలం వామన్న, శీరం శివ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల బహిష్కరణ తీర్మాణ పత్రాల అందజేత

విశాలాంధ్ర-పరవాడ: తాడి గ్రామస్తులను ఆయా రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని, ప్రభుత్వాలు మారినా తమ సమస్యలు పట్టించుకోలేదని గ్రామ స్తులంతా ఏకమై ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు తీర్మానించుకున్నారు. ఈ తీర్మాణ పత్రాలను గురువారం జిల్లా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మాదంశెట్టి నీలబాబు, మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు, గ్రామస్తులు గుమ్మాల రాము, ఎస్ రమణ, కోమటి కులదీప్ రాజ్, ఎం సూరిబాబు, ఎస్.రాజు, కె.అచ్చిబాబు, కె.సూరి బాబు, ఎన్.రాజు, ఎన్. పడమటయ్య, ఫైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు

విశాలాంధ్ర -మాకవరపాలెం: సార్వత్రిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రశాంతవైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడం కోసం మాకవరపాలెం మండలంలో వజ్రగడ, లచ్చన్నపాలెం, బూరుగుపాలెం, గ్రామాల్లో పోలీసులు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై రామారావు సెంట్రల్ పారా మిలటరీ ఫోర్స్, పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన, బిజెపి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అభ్యర్థి వంగలపూడి అనిత గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, మజ్జూరి నారాయణరావు, చింతకాయల రాంబాబు, పల్లా విలియం కేరి, వేముల వెంకటేశ్వరరావు, యగదాసు నానాజి, దేవవరపు రఘు, ఆచంట దొర, నారపురెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- బుచ్చయ్య పేట : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన వారందరు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని బుచ్చయ్యపేట తహశీల్దార్ కె.శ్రీకాంత్ కోరారు.గురువారం దిబ్బిడి గ్రామంలో స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించగా ఓటర్ల ప్రతిజ్ఞను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఒమ్మి అప్పారావు చదివి వినిపించారు.అనంతరం ఓటు హక్కు వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు.దిబ్బిడి హైస్కూల్ నుంచి స్థానిక రామాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో రెవెన్యూ,పంచాయతీరాజ్, సచివాలయ తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఓటు మన హక్కు అని నినాదాలు చేశారు.ఓటు ద్వారా ఉత్తమ నాయకులను ఎన్నుకోవాలని, యువతి యువకులు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాచార్య, ఉప తహసిల్దార్ అరుణ్ చంద్ర, ఎంఈఓ బి.కాశీ విశ్వేశ్వరరావు,అగ్రికల్చర్ ఆఫీసర్ బి.భాస్కరరావు,స్థానిక ఎస్ఐ డి.ఈశ్వరరావు,వెలుగు సిసి వెంకటరావు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

నాటు సారా తయారీపై పోలీసులు దాడులు

పట్టుకున్న సారాతో పోలీసులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామ సమీపంలో నాటు సారా తయారీపై సీఐ వి.అప్పలరాజు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 8 ప్యాకెట్లలో 80లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, వెయ్యి లీటర్ల నాటుసారా తయారీ పులుపును ధ్వంసం చేశారు. ఈమేరకు పెంకే వీరబాబు, సూర్యారావులపై కేసు నమోదు చేసినట్లు సీఐ అప్పలరాజు తెలిపారు. ఈదాడిలో ఎస్సై జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

8,9 వార్డులో టిడిపి, జనసేన, బిజెపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణంలోని 8,9 వార్డుల్లో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కలిసి ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థి వంగలపూడి అనితకు ఓటు వేసి గెలిపిచాలని కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈకార్యక్రమంలో మల్లపురెడ్డి రమాకుమారి, చింతకాయల రాంబాబు, పల్లా విలియంకేరి, మలిపెద్ది వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు, జూరెడ్డి ప్రసాద్, లెక్కల గోవిందు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, సూరా సుబ్రమణ్యం, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, చిరుకూరి పేర్రాజు, రాజాన ఆది, ముంజులూరి దుర్గాప్రసాద్, ఆచంట దొర, శివలంక నాగమల్లి, బివిఎస్ నారాయణ, విజయ్, కువల కుమార్ తదితరులు పాల్గొన్నారు.